శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎమ్మెల్యేని కలిసి అభినందించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు,జూన్ 7,ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శుక్రవారం కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కందుకూరు రాజకీయ చరిత్రలో అత్యదిక మెజారిటీ సాదించిన వ్యక్తిగా ఇంటూరి చరిత్రను తిరగ రాశారని అభినందించారు.ఆయన వెంట తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు,కూటమి సభ్యులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



కందుకూరు,జూన్ 7,ప్రభాతవార్త : వైకాపా కార్య కర్తలు నిబ్బరంగా ఉండాలని ,రాబోయే కాలంలో పార్టీ పూర్వవైభవం పొందుతుందని ప్రకాశంజి ల్లా స్థానిక సం స్థల ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అ న్నారు.శుక్రవారం సాయంత్రం కందుకూరులోని తన నివా సంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాటా ్డుతూ ప్రజా సంక్షేమానికి విఘాతం కలిగినప్పుడు ప్రజాక్షేత్రంలో ఉండి పోరాటం చేస్తామన్నారు.కూటమి సభ్యులు వారు ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజలకు సుపరిపాలన అందించాలని పాలనలో ఇబ్బందులు తలెత్తితే బాధ్యతాయుత ప్రతిపక్షంగా తాము పోరాడతామని తెలిపారు.నూతనంగా ఎన్నికలలో గెలిచిన కూటమి భాధ్యులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం** మంగళగిరి శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును నెల్లూరు తెలు గుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి శుక్రవారం మంగళగిరి క్యాప్ కార్యాలయంలో కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా రాజకీయాలపై ఆయనతో కాసేపు చర్చించారు. అనంతరం పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభిస్తుందని లోకేష్ హామీ ఇచ్చారు.

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో భేటి అయిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుతో అమరావతిలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భేటి అయ్యారు. ఈ సందర్భంగా వారు మంగళగిరి ఎమ్మెల్యేగా రికార్డు మెజారిటీతో విజయం సాధించిన నారా లోకేష్ బాబుకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సంగ్రామంలో కాకాణి గోవర్ధన్ రెడ్డిని మట్టి కరిపించి 20 ఏళ్ల తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన యువనేత సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని లోకేష్ బాబు అభినందించారు.

## కామాక్షితాయిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త** పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయిని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దర్శిం చుకున్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత ఆమె మొట్టమొదటి సారి శ్రీ మల్లి కార్జు న స్వా మి ,కామాక్షితాయిని దర్శించుకున్నారు.ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా,అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె గోత్రలనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో జొన్నవాడ దేవస్దానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయకులు, టిడిపినాయకులు బత్తల హరికృష్ణా, కడివేటి హరికుమార్‌రెడ్డి, తదితరులున్నారు.

## ప్రశాంతిరెడ్డిని కలిసిన ఏపీ ఎన్‌జీజీఓస్



**నెల్లూరు,వైద్యం,జూన్ 7,ప్రభాతవార్త** మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసి శుభాభినందనలు తెలియజేసిన ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,అసోసియేట్ అధ్యక్షులు అంజేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు కరుణమ్మ,మధు,కృష్ణకుమా ర్,కృష్ణం రాజు,మహిళా జిల్లా చైర్‌పర్సన్ చిన్నమ్మ,రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వర్ణలత,నెల్లూరు నగర అధ్యక్షులు రామ కృష్ణ,కార్యదర్శి మార్కండేయులు,కార్యవర్గసభ్యులు సురేష్,జనార్ధన్‌రావు,చెంచయ్య,బుచ్చి అధ్యక్షులు విజయలక్ష్మి, కార్యదర్శి బషీర్,కోవూరు అధ్యక్ష కార్యదర్శులు దిలీప్,కోటేష్,ఇందుకూరుపెట కార్యవర్గ సభ్యులు,మహిళా ఉద్యోగులు,అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం :** నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ ఎంపిలు ఆ పార్టీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఢిల్లీ చేరుకున్నారు. నెల్లూరు ఎంపిగా ఘన విజయం సాధించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా చంద్రబాబు నాయుడుతో కలసి ఢిల్లీలో ఉన్నారు. ఈ రోజు జరగబోయే ఎన్‌డిఏ కూటమి నేతల సమావేశంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొనున్నారు.

# వైభవంగా ధ్వజా అవరోహణం,అలకలతోపు





**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త**పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ద్వజా అవ రోహణం,అలకలతోపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్వజారోహణం రోజు కొడిముద్ద తిన్న భక్తులు ద్వజాఅవరోహణం రోజు కూడా స్వామి అమ్మ వార్లను దర్శించుకొని కొడి ముద్ద ప్రసాదంగా స్వీకరించారు. అనంతరం అలకలతోపు కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నెల్లూరుకి చెందిన న్యాయవాది కొండా మల్లికార్జునరెడ్డి,శ్రీశైలం క్రిష్ణమూర్తిశర్మ,హైమావతమ్మ ఉభయకర్తలుగా వ్యవహారించారు.రాత్రికి అశ్వవాహనం, ఏకాంతసేవ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఉభయకర్తలుగా చిక్కుడు వెంకట కామేశ్వరప్రసాద్,కీర్తి శేషులు దుద్దుకూరి పురుషోత్తం స్పెసిఫిక్ ఎండో మెంట్ వారు వ్యవహారించారు. అనంతరం ప్రత్యేక పూష్పాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా దర్శి సుబ్బారావు వింజమూరు వారు వ్యవహారించారు .కార్యక్రమాలను ఆలయ ఛైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి,ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణ పర్యవేక్షించారు.

## వేదగిరి లక్ష్మీనరసింహుని సన్నిధిలో డాక్టర్ పొంగూరు నారాయణ దంపతులు

### స్వామి వారికి పట్టువస్త్రాలు అందజేత
### ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన నిర్వాహకులు
### ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదం అందుకున్న నారాయణ, రమాదేవి దంపతులు
### ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించిన సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నరసింహకొండలో వెలసి భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతున్న శ్రీ వేదగిరి లక్షీనరసింహస్వామి వారిని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవి శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన నారాయణ, రమాదేవి దంపతులకు నిర్మాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వేదగిరి లక్ష్మినరసింహస్వామి పట్టువస్త్రాలను డాక్టర్ నారాయణ, రమాదేవి దంపతులు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. కాసేపు ఆలయంలో తిరుగాడుతూ అందరితో ఆప్యాయంగా మాట్లాడారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని సిటి ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు ఆకాంక్షించారు.



## బృందావనం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** కావలి పట్టణం బృందావనం హౌ సింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కావ లి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆయ న సతీమణి లత దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయం చుట్టు శాస్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రదక్షణ చేశారు. అనంతరం ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాంమాల్యాద్రి, కాలనీ వాసులు ఎమ్మెల్యే దంపతులకు అపూర్వ స్వాగతం పలికారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెంకటేశ్వరస్వామిని వేడుకున్నారు.

## ఎస్పీతో భేటీ అయిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు క్రైం, జూన్ 7, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం టిడిపి నేత కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీజ్‌తో శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పికి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, మదన్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అరవ శీను, శివయ్య నాయుడు తదితరులు గిరిధర్ రెడ్డి వెంట ఉన్నారు.

# చిరువ్యాపారులకు నారాయణ చేయూత

**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త- వైద్యం** నిరుపేద ప్రజల జీవనోపాధులు మెరుగుపరచడంతో పాటు నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేసారు. శుక్రవారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో 18 మంది చిరువవ్యాపారులకు టిడిపి శ్రేణులతో కలిసి ఆయన తోపుడుబండ్లను పంపిణీ చేశారు. భవిష్యత్తులో కూడా అన్ని విధాలా ఆదుకునేలా తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ మీద, పార్టీ మీద నమ్మకంతో అత్యధిక మెజారిటీ అందించిన ప్రజల రుణం తీర్చుకునే విధంగా తన విధి విధానం ఉంటుందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయడమే పార్టీ సిద్ధాంతమని, తన ధ్యేయమని నారాయణ చెప్పారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను పర్యటన చేపట్టిన సమయంలో ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూశానన్నారు. వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గెలిచిన మరుక్షణం నుంచే ముందడుగు వేస్తున్నట్లు తెలియజేసారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో 94 వేల నివాసాలు ఉండగా దాదాపు 80 వేల ఇళ్లను స్వయంగా పరిశీలించానని చెప్పారు. ఈ సమయంలో కొందరు చిరువ్యాపారులు తమ బాధలను తెలియజేస్తూ తోపుడు బండ్ల మీద ఆధారపడి బతికే తాము అధిక వ్యయానికి బండ్లు తీసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బండ్లు ఇస్తే కొంతమేర ఆదారంగా ఉంటాయని, వారి జీవనోపాధి కోసం తోపుడు బండ్లు అడిగారన్నారు. వారి కోరిక మేరకు ప్రస్తుతం 18 తోపుడు బండ్లను చిరువ్యాపారులకు అందజేసి వారి జీవనోపాధులు మెరుగుపడేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల కోడ్‌కు ముందు 150 తోపుడు బండ్లు ఇచ్చామని, అనంతరం మరో 200 బండ్లు అడిగారన్నారు. చిరువ్యాపారుల జీవనోపాధులు సరిచేసే విధంగా తమ సొంత నిధులతో వీలైనంతవరకు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. గతంలో ఆధరణ ప్రోగ్రాం ద్వారా చేయూతనందించడం జరిగిందని, అయితే వైసిపి ప్రభుత్వం అలాంటి వాటినన్నింటిని క్లోజ్ చేసిందని మండిపడ్డారు. త్వరలో ప్రజోపకరణ పథకాన్నింటిని తిరిగి పున: ప్రారంభిస్తామని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, టిడిపి ముఖ్య నేతలు, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆనం సన్మాంచిన అన్నారెడ్డిపాళెం, జెండాదిబ్బ నాయకులు



**సంగం జూన్ 7 ప్రభాతవార్త :** మాజీ మంత్రి,ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డిని అన్నారెడ్డిపాళెం నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి, జెండాదిబ్బ నాయకులు నరేష్ పలువురు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జెండాదిబ్బ,అన్నారెడ్డిపాళెం గ్రామాలలో మంచి మెజార్టీ తెచ్చినందుకు ఎమ్మెల్యే వారిని అభినందించారు.

## తెలుగుదేశం విజయంతో తిరుమలకు పాదయాత్ర



**మనుబోలు, జూన్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు అంబేద్కర్ నగర్ నుండి శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీ వెంకటేశ్వరస్వామి దగ్గర మొక్కు తీర్చుకునేందుకు తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్‌కుమార్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయపాటి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, ఎన్డీఏ కూటమి విజయం సాధించినందున తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంకటేశ్వరస్వామికి మొక్కుబడులు చెల్లించుకునేందుకు తిరుమలకు బయలుదేరి వెళ్తున్నట్లు చెప్పారు. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రిగా చంద్రమోహన్‌రెడ్డిలు పదవులు అలంకరిస్తారని, వారికి వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని కిరణ్ ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ గెలవడం అన్ని వర్గాల ప్రజలకు సంతోషాన్ని నింపిందని, అది మాటల్లో చెప్పలేమని పచ్చిపాల రామిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని, మరో ఐదేళ్ల పాటు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని, రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ఈ పాదయాత్రలో పార్టీ నాయకులు చేరెడ్డి పద్మనాభరెడ్డి, పుట్టా మస్తాన్, వేమూరు శ్రీనివాసులు రెడ్డి, ఆర్.ప్రణయ్, అడపాల విజయ్‌కుమార్, డి.నరేష్, చింతపూడి శ్రీనివాసులు, పి.శివయ్య, రాయపాటి ప్రణయ్, ఎం.శ్రీనివాసులు పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు. వీరిని మహిళలు దగ్గరుండి సాగనంపారు.

## ఆత్మకూరు శాసనసభ్యులు 'ఆనం'ను కలిసిన చల్లా



**అనంతసాగరం, జూన్7, ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో పాతాళపల్లి తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు చల్లా వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా సంపూర్ణమ్మలు కలిశారు. ఈసందర్భంగా 'ఆనం' ను శాలువాలు, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా చల్లా వెంకటరమణారెడ్డిని మాట్లాడుతూ ఆనం రామనారాయణరెడ్డి హయాంలో పాతాళపలి4ల గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆనంకు మంత్రి పదవి రావాలని కోరుకుంటు న్నామన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బిట్రగుంట, జూన్ 7 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కావలి-బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య కి.మీ.218/19-17 పోస్టుల మధ్య ఎగువ లైన్‌కు, దిగువ లైన్‌కు మధ్యలో సుమారు 40-45 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందాడు. మృతుడు బులుగు రంగు డిజైన్ కలిగిన తెల్లని నిండు చేతుల చొక్కా ధరించి వున్నాడు. మృతదేహాన్ని కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకి తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## ఆనం గెలుపుతో కాలనడకన మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు



**చేజర్ల జూన్ 7 ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా ఎన్నికైన మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడంతో చేజర్ల మండలంలోని కొలపనాయుడుపల్లి, నెన్నూరు తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు శుక్రవారం కాలినడకతో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా కొలపనాయుడుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీనాయకుడు అచ్చాల సుబ్బరెడ్డి ఆద్వర్యంలో రెండు గ్రామాల నాయకులు,కార్యకర్తలు భారీగా కాలినడకతో తరలివెళ్లారు. పెంచలస్వామిని దర్శించుకొని ఆనం విజయం సాదించడంతో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రంలో ఉన్నత పదవులు అదిరోహించే విధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజల తాగునీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే కావ్య




**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో వున్న పళంగా వైసిపి కాంట్రాక్టర్లు తాగునీటి ట్యాంకర్ల సరఫరాను నిలిపివేసి అలజడి సృష్టించడంతో ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెంటనే స్పందించారు. యుద్ధప్రాతిపదికన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను చేపట్టి ప్రజల ప్రశంసల్ని అందుకున్నారు. కావలి పట్టణంలోని వైకుంఠపురం, పెంకుల ఫ్యాక్టరీ, హరిజనవాడ, అరుంధతీయవాడ, బాలకృష్ణారెడ్డినగర్ ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఎమ్మెల్యే కావ్య చొరవతో ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఆయన ప్రజల అభినందనలు పొందారు.

## ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్




**ముత్తుకూరు, జూన్7, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా, భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఎమ్‌వి పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి సిహెచ్ రాజశేఖర్, ఎస్ఈఐఎల్ ఎనీర్జీ ఇండియా లిమిటెడ్ ఓఅండ్ఎమ్ హెడ్ సునీల్‌కుమార్ గుప్తా హాజరైయ్యారు. కంపెనీ హెచ్ఓడీలు, ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఉత్తమ ప్రమాణాలను అనుసరించడం ద్వారా, వివిధ పర్యావరణ అనుకూల కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతంలో అతి తక్కువ కార్బన్ ఉద్గారాలతో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆదర్శంగా నిలుస్తోందని ఎపిపిసిబి ప్రాంతీయ అధికారి సిహెచ్ రాజశేఖర్ ప్రశంసించారు. పర్యావరణ సుస్థిరత, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన ప్రాంతాల్లో, చుట్టుపక్కల గ్రీన్‌బెల్ట్‌లను అబి. వృద్ధి చేసింది. ఫలితంగా వలస వచ్చిన 20కంటే ఎక్కువ విభిన్నమైన పక్షి జాతులు సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ జనరేషన్ కాంప్లెక్స్‌లోని బూడిద-చెరువులు, ఇతర నీటి వనరులను క్రమం తప్పకుండా సందర్శిస్తున్నారు.

## ప్రశాంతిరెడ్డి గెలుపుతో సంబరాలు



**విడవలూరు, జూన్ 7, ప్రభాతవార్త :** జరిగిన ఎన్నికల్లో భాగంగా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండల కేంద్రం సినిమా హాల్ కోడలి వద్దనుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా పెద్ద ఎత్తున మేళాలతో ర్యాలీగా నిర్వహిస్తూ హోరా హోరీగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతూరు శ్రీనివాసులరెడ్డి, చెముకుల చైతన్య, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, పట్నంరాము, మధుర సుబ్బు, చమకుల వేణు, కాటంరెడ్డి సురేష్, దాసరి విజయ్ కుమార్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆనం గెలిచారు : అభిమానులు మొక్కు తీర్చుకున్నారు



**చేజర్ల జూన్ 7 ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకర్గం శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి విజయం సాదించడంతో మండలంలోని యనమదల పంచాయితీలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన టిడిపినాయకులు అంకమ్మ తల్లి సన్నిధిలో 101 టెంకాయాలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీనాయకులు ఏలూరు కేశవచౌదరి, ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాదించడంతో ఈమొక్కలు తీర్చుకున్నారు. ఏలూరు కేశవ చౌదరి గ్రామస్తులందరు 101 టెంకాయల్ని కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు కేశవ చౌదరి మాట్లాడుతు ఆనంరామనారాయణరెడ్డి సారద్యంలో ఆత్మకూరు నియోజకవర్గం అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అన్ని గ్రామాలలో సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో దాసరి ప్రసాద్, టంగుటూరి రవి, మల్లికార్జున, టంగుటూరు రమణయ్య, కొప్పాల శేఖర్, పత్రి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే సత్యకుమార్‌ను సత్కరించిన కావలి గుండ్లపల్లి



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** ధర్మవరం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే వై.సత్యకుమార్ యాదవ్‌ను శుక్రవారం విజయవాడలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నెల్లూరు జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తనకు సోదర సమానులైన వై.సత్యకుమార్‌ని అభినందనలు తెలియజేశానని తెలిపారు.

## ఇంటూరిని అభినందించినకావలి మాజీ టిడిపి ఇన్‌చార్జ్ మాలెపాటి



**కందుకూరు, జూన్ 7, ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కు కావలి టిడిపి మాజీ ఇంచార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు శుక్రవారం కొత్తపేట గ్రామంలో శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపేట గ్రామంలో జరుగుతున్న గంగమ్మ తిరునాళ్ళ కార్యక్రమానికి గ్రామమస్థుల కోరిక మేరకు ఇంటూరి నాగేశ్వరరావు ఆ గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న మాలెపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్యేను కలిసి అభినందించారు. టిడిపి వీరాభిమాని పద్మ ఇంటిలో ఇద్దరు నేతలు కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని టిడిపి నేతలు కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నెర్ర చేసిన మున్సిపల్ అధికారులు దిగొచ్చిన ట్యాంకర్ల నిర్వాహకులు

**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కావలి మున్సిపాల్టీ పరిధిలోని వైసిపి మున్సిపల్ ట్యాంకర్ల కాంట్రాక్టర్లు వున్న పళంగా ట్యాంకర్లను నిలిపివేసి తాగునీటి కృత్రిమ కొరత సృష్టించారు. దీంతో తాగునీటి కోసం ప్రజలు తల్లడిల్లిపోయారు. వెంటనే మున్సిపల్ అధికారులు తీవ్ర స్థాయిలో స్పందించారు. ట్యాంకర్ల వైసిపి కాంట్రాక్టర్లపై కన్నెర్ర చేయడంతో శుక్రవారం ట్యాంకర్ల నిర్వాహకులు దిగొచ్చారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను కొనసాగిస్తామని చెప్పి తాగునీటిని సరఫరా చేశారు. ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా ట్యాంకర్లు నిలిపివేస్తే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. దీంతో వైసిపి ట్యాంకర్ల సరఫరా కాంట్రాక్టర్లు అధికారుల ఆదేశాలకు తలొగ్గి నీటి సరఫరాను కొనసాగించారు.

## కొద్దిపాటి వర్షానికే పొంగిపొర్లుతున్న మున్సిపల్ మురుగు కాలువలు

**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో రెండు రోజులుగా అప్పుడప్పుడు పడుతున్న వర్షానికి మున్సిపల్ కాలువల మురికినీరు పొంగిపొర్లి రోడ్ల మీద పరుగులు తీస్తున్నాయి. దీంతో పట్టణ పురవీధులు దుర్గంధభూయిష్టంగా మారాయి. కొన్ని వీధులలో నీరు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందులుగా మారాయి. కావలి పట్టణ జాతీయ రహదారిపై ముసునూరు సెంటర్‌లో, తదితర ప్రాంతాలలో కాలువల్లోని మురుగు నీరు రోడ్ల మీదకు చేరి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువల్లో నీరు ఎల్లవేళలా పారుదల జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే పట్టణ పురవీధులలో కుక్కలు, పందులు స్వైర విహారం చేయడంతో ప్రజలు భయకంపితులవుతున్నారు. కుక్కలు, పందుల బెడద నుంచి ప్రజల్ని కాపాడాలని కోరుతున్నారు.

## కమిషనర్ మర్యాదపూరవ్వకంగా కలసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త :** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ ని నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరులు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు .కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు పై వారు చర్చించుకున్నారు.

## మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలు

**సంగం జూన్ 7 ప్రభాతవార్త :** సంగం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ అశోక్ , సబ్‌యూనిట్ ఆఫీసర్ ఆద్వర్యంలో మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలు సందర్భంగా ర్యాలని నిర్వహించారు . ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతు ప్రస్తుత తరుణంలో మురికి నీరు, నిలువ ఉండడం వలన మలేరియా జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రజలందరు మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలని ఆయన సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి ఇంట్లో నిలువవున్న మురిగునీరు తొలగించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ ఎస్‌కె ఖాదర్‌బాషా, ఎంపిహెచ్ఇఒ మల్లికొండయ్య, హెచ్ఇ ఆరోగ్యమేరీ, హెల్త్‌సూపర్‌వైజర్ జలీల్‌అహ్మద్, ఆరోగ్యసిబ్బంది ఉన్నారు.



## కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించినందుకు అభినందనలు



**బిట్రగుంట, జూన్ 7 ప్రభాతవార్త :** ఎన్డీఏ కూటమికి చెందిన కావలి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు బోగోలు మండలం నుండి మెజార్టీ ఓటర్లు తమ ఓటు హక్కును వేసి గెలిపించినందుకు మండల టిడిపి నేతలు అభినందనలు తెలిపారు. మండల టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో తమ పార్టీకి 23 మంది మాత్రమే శాసనసభ్యులు వున్నారని హేళన చేసిన వైసిపి నేతలు ప్రస్తుతం కూటమితో కలుపుకొని 164 మంది ఎమ్మెల్యేలు, 22 మంది పార్లమెంట్ సభ్యులను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని పార్టీ నేతలు హుందాగా వ్యవహరించాలని, వ్యక్తిగత దూషణలకు, సవాళ్లకు దిగజారడం మంచి సంప్రదాయం కాదన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితో కలిసి మండలంలో సమస్యలన్ని పరిష్కరించేందుకు తమవంతు పాత్ర పోషిస్తామన్నారు. ప్రజలు తమపై విశ్వాసం వుంచినందుకు వమ్ము చేయమన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు యం.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు ఎర్రం వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నేతలు కాండ్ర రఘురామయ్యనాయుడు,రావి విజయ్‌కుమార్, యన్నాబత్తిన వెంకటేశ్వర్లు, బుర్రి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యువత గ్రంధాలయాలను సందర్శించాలి




**కావలి రూరల్, జూన్ 7 ప్రభాతవార్త :** విద్యార్థులు, యువత గ్రంధాలయాలను సందర్శించి పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని కావలి న్యాయస్థానాల ఎపిపి మృదుల తెలిపారు. కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ శాఖ గ్రంధాలయంలో మే నెల 15వ తేది నుండి జూన్ 7వ తేది వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు గ్రంధాలయాధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిపి మృదుల ముఖ్యఅతిధిగా పాల్గొని ఈ శిబిరంలో వివిధ రకాల పోటీ పరీక్షలలో ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను సెలవు దినాలలో గ్రంధాలయాలకు పంపి సామాజిక విజ్ఞానాన్ని, పోటీ పరీక్షలలో పాల్గొని ఉద్యోగాలు సంపాదించడానికి గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.గ్రంధాలయాధికారిణి ఎస్.సునీత మాట్లాడుతూ పాఠకులు తరచు గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు, గ్రంధాలు, పురాణాలు, చరిత్ర, స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర చదివి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి పిజి సెంటర్ అధ్యాపకురాలు మంజుల, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రి శిలఫలాకాలు ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి




**వెంకటాచలం జూన్ 7 ప్రభాతవార్త :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య సుందరవల్లి అర్ధరాత్రిలో పాత భవనాలకు,కొత్త భవనాలకు ఎన్నికల కోడ్ ఉండగానే శిలఫలాకాలు ఏర్పాటు చేయడంపై వెంకటాచలం మండల టిడిపి నాయకులు శుక్రవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి వెళ్లి శిలఫలాకాలు ఏర్పాటుపై వివిఎస్‌యూ శిబ్బందిని నీలదీశారు.భవనల నిర్మాణాలు ఏర్పాటు కాకుండానే శిలఫలకాలను ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.రెండు సంవత్సరాలు క్రిందట నిర్మించిన భవనాలను ప్రస్తుతం నిర్మాణములో ఉన్న భవనాలను హుటా హుటిన ప్రారంభత్సవాలు చేయడంపై గవర్నర్‌కు పిర్యాదు చేస్తామన్నారు.వైసిపి రంగులతో యూనివర్శిటిలో పలు భవన సముదాయాలు ఏర్పాటుపై వీసి సమాదనం చెప్పాలన్నారు.వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి బందువు కావడంతోనే ఉపకులపతి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారు. ఐదు ఏళ్లలో యూనివర్శిటిలో లెక్కకు మించి దోపిడి,అవనీతి అక్రమాలు జరిగాయన్నారు. యూనివర్శిటిలో జరిగిన శిలఫలకాలు, అవనీతి అక్రమాలు గవర్నర్ స్పదించి విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## గిరిధర్ రెడ్డిని కలిసిన సుజయ్ బాబు



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి నాయకుడు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని జనసేన పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు శుక్రవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ నియోజకవర్గంలో దాదాపు 35 వేల ఓట్లతో తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజయంలో కీలక భూమిక పోషించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాత్ర అమోఘమని సుజయ్ బాబు అన్నారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి శాలువా కప్పి, పూల బొక్కేని అందజేసి సన్మానించారు.

## లింగపాలెంలో ఎమ్మెల్యే ఇంటూరికి బ్రహ్మరధం



**వలేటివారిపాలెం జూన్ 7, ప్రభాతవార్త :** మండలంలోని లింగపాలెం గ్రామస్తులు శుకృవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు బ్రహ్మరధం పట్టారు.శాసనసభ ఎన్నికల్లో ఆయన బారీ మెజారిటీతో గెలవడంతో గ్రామ టీడీపీ నేతలు ఆధ్వర్యలో ఎమ్మెల్యేకి విజయోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేపై ఆత్మీయంగా పూలుచల్లుతో హారతులిస్తూ ఘనంగా స్వాగతించారు.కార్యకర్తలంతా రెండు దశాబ్దాల కల నెరవేరిందంటూ ఆనందోత్సహాన్ని పంచుకున్నారు. ఇందుకు చిహ్నంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమాభివృద్ధిఫలాలుఅందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం, కందుకూరు, గుడ్లూరు. టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య,జనిగర్ల నాగరాజు, స్దానిక టీడీపీనాయకులు గొర్రెపాటి మాధవ,వడ్లమూడి శ్రీనివాసులుతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం అవసరం



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలు వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం కోవూరు , బుచ్చి మండలాలకు సంబంధించిన ఆయాలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలు ఆ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా కేంద్రం పరిధిలోని మూడు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి తీసుకువచ్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా విద్యార్థులు కూడా పరిశుభ్రంగా ఉండేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుని కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్నలక్ష్మి, శకుంతల, ఉమా, ప్రమీల, తదితరులు ఉన్నారు.

## పారిశుధ్యానికి ప్రజలు సహకరించాలి



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలు పారిశుధ్యానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఈవోపీఆర్డీ నాగూర్‌వలి అన్నారు. కోవూరు మండలం పాటూరు, గుమ్మలదిబ్బ గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన బకాయిలను పంచాయతీకి చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి



**వరికుంటపాడు, జూన్7, ప్రభాతవార్త :** పశువుల మేత కోసం పోలంలోకి వెళ్ళిన యువకుడిని పిడుగుపాటు రూపంలో మృతువాత చెందిన సంఘటన మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాదెండ్ల రవీంద్రబాబు(32) పశువుల మేత కోసం సమీపంలోని పోలంలోకి వెళ్ళి, గడ్డిని తీసుకొని వస్తుండగా ఒక్కసారిగా పిడుగుపడి అతను అక్కడి అక్కడే మృతి చెందాడు. గడ్డి కోస్తు ఉన్న తన తల్లి గమనించి కేకలు వేస్తు అక్కడికి వెళ్ళగా అతను అప్పటికే మృతి చెందారనీ తెలిపారు.మృతుడికి భార్య , ఓ కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి,వివరాలు సేకరించారు.

## ఎమ్మెల్యే కావ్యను సత్కరించిన మాలేపాటి



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ నేత మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో దగదర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కావ్య టిడిపి కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. కావలి ఎమ్మెల్యే కావ్య చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. పూలమాలలు, పుష్పగుచ్చాలు అందజేసి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మాలేపాటి, ఎమ్మెల్యే కావ్య ఒకర్నినొకరు సత్కరించుకున్నారు. జై తెలుగుదేశం, జైజై తెలుగుదేశం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## కరెంటు నిలుపుదల

**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త - వైద్యం :** 33/11 తెలుగుగంగ సబ్ స్టేషన్‌లోని 11 కెవి గాంధీ నగర్ ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా చాణక్య పూరి, ఎవికె ఎస్టేట్, వి‌ఎంఆర్ నగర్, ఆర్‌సిఆర్ నగర్, శాంతి నగర్, గాంధీ నగర్, సుభాష్, చంద్రబోస్ నగర్, శాంతి నగర్, గాంధీ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, వివర్స్ కాలనీ తదితర ప్రాంతాలలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 సిజి రోడ్డు సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా జాకీర్ హుస్సేన్ నగర్, కిసాన్ నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 11 కెవి ఎన్టీఆర్ నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 ఆటో నగర్ సబ్ స్టేషన్ నందు 11 కెవి వెంకట రెడ్డి నగర్ ఫీడర్ మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపు కారణంగా వెంకటరెడ్డి నగర్, చైతన్యపూరి కాలనీ, గాంధీ నగర్ రోడ్ వినాయక స్వామి గుడి వరకు తదితర ప్రాంతాలలో ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ నెల్లూరు డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ముగిసిన వేసవి శిక్షణా శిబిరాలు



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనంపై తగు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, భాస్కర్‌రావు, ఎస్‌కే రంతుల్లా, బి. వెంకయ్య, సీనియర్ పాఠకులు ఆర్. సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## మందుల వాడకంలో అలసత్వం తగదు



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న వారు మందులు వాడకంలో నిర్లక్ష్యం తగదని, క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సలహాలు, సూచనలు ప్రజలు తప్పక పాటించాలన్నారు. వృద్ధులు నడక, వ్యాయామం వంటి వాటిపై చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## ప్రశాంతిరెడ్డిని కలిసిన కోవూరు ఎస్సై



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరు ఉమ్మడి అభ్యర్థిగా విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని శుక్రవారం కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన ఎస్సై




**వలేటివారిపాలెం జూన్ 7, ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన ఇంటూరి నాగేశ్వరరావును వలేటివారిపాలెం ఎస్సై బి.బి. మహేంద్రనాయక్ శుకృవారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు అందచేశారు.

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన బోగోలు ఎంపిడివో



**బిట్రగుంట, జూన్ 7 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యేగా ఎన్నికైన కావ్య కృష్ణారెడ్డిని బోగోలు ఎంపిడివో షేక్ జమీవుల్లా, ఇవోపిఆర్‌డి శ్రీదేవిలు కలిసి శుక్రవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొని అభినందించారు.

## చెమిడిదపాడు ఆంజనేయస్వామి గుడిలో పోతుల ప్రసాదు పూజలు



**గుడ్లూరు,జూన్ 7,ప్రభాతవార్త :** మండలంలోని చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీరామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీపంచముఖ ప్రసన్న ఆంజనేయస్వామి గుడి వద్ద శుక్రవారం పోతుల ప్రసాదు పూజలు నిర్వహించారు.హనుమాన్ దీక్షా గురుస్వామి హనుమత్ ప్రసాదు ఆద్వర్యంలో శ్రీరామ శరణ్ గురుదేవులకు,సువర్చలా ఆంజనేయస్వామి వారికి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనుల గురించి ట్రస్ట్ అధ్యక్షుడుఆలూరి వెంకట హనుమంతరావు పోతుల ప్రసాదుకు వివరించారు.ఆయన వెంట కారసాల శ్రీనివాసులు, వర్ధినేని అజయ్‌బాబు, సిద్దయ్య, రమేష్, చిత్తారుశ్రీనివాసులు ఉన్నారు.

## వరంగల్ మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, జూన్ 7, ప్రభాతవార్త :** వరంగల్‌లో జులై 7వ తేదీన నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరులో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో జులై 7వ తేదీన జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జులై7న జరిగే ఈ కవాతు చూస్తే ప్రతి ఒక్కరికి ఆశ్చర్యం కలిగేలా ఉండాలని సూచించారు. అందుకు ఇప్పటి నుంచే ఎవరికి వారు బాధ్యత తీసుకుని సన్నాహక కవాతును కూడా జిల్లాలోని అన్ని మండలాల్లో జరగాలని దానికి ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగ మాట్లాడుతూ వరంగల్‌లో జరిగే కవాతును జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థల కార్యకర్తలు వరంగల్ పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.కొండయ్య మాదిగ, ఏగూరి వెంకటేశ్వర్లు మాదిగ, గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, తాటిపర్తి అంకయ్య మాదిగ, గంగపట్ల సింహ్యాద్రి మాదిగ, మంద సుజాత మాదిగ, జి.వెంకట రమణయ్య, మహిళా నేత సుజాత, తాళ్ళూరి శేషయ్య మాదిగ, కంటేపల్లి చెంగయ్య, జి.ఆదినారాయణ, కత్తి శివయ్య, వడ్లపల్లి రమణయ్య, దుడ్డు రవి, గోచిపాతల ఆనంద్‌రావు, రమణయ్య, నల్లిపోగు అంకయ్య, గుంటగాని ఏలియా, జి.నాగేశ్వరరావు, ఎం.నరేంద్ర, డి.కోటయ్య, కే.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ని కలిసిన షాజహాన్



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీ జ్‌ను మదనపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు షేక్ షా జహాన్, శుక్రవారం నగరంలోని హరినాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా షాజహాన్ అబ్దుల్ అజీజ్‌కి శాలువా కప్పి, పూల బొక్కేని అందజేసి సత్కరించా రు. అనంత రం అబ్దుల్ అజీజ్ షాజహాన్‌కి శాలువా కప్పి సాధిం చిన విజయం పై ప్రశంసించారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ ఛాంబర్ స్వాధీనం




నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం : నెల్లూరు ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌లో ఇప్పటి వరకు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ కోఆర్డినేటర్‌గా వ్యవహ రించిన లక్ష్మి సునంద చాంబర్‌కు సంబంధించి జిజిహెచ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారు ఆ చాంబర్‌కు తాళాలు వేశారు. కమిటీకి ఎప్పుడో కా లం పరిమితి తీరిపోయింది. కానీ అధికార పార్టీ అం డదండలతో ఇప్పుడు వరకు జిజిహెచ్‌లో వారే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం మారడంతో అధికారుల్లో కదలిక వచ్చి దిద్దుబాటు చర్యలో భాగంగా కోఆర్డినేటర్ చాంబర్‌కి తాళాలు వేసి స్వాధీనం చేసుకున్నారు.

## అజీజ్‌కు అభినందనలు తెలిపిన పలువురు



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌ను నగరంలోని హరనాధపురంలోని ఆయన నివాసంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. గజమాలలు, పూలమాలలు, శాలువా, బొక్కేలతో సత్కరించారు.

## ఆనంని కలిసిన కురుగొండ్ల



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న ఆత్మకూరు నియోజ కవర్గం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రామ నారాయణరెడ్డికి శాలువా కప్పి కురుగొండ్ల రామకృష్ణ పూల బొక్కేని అందజేసి సన్మానించారు. అనంతరం కాసేపు జరిగిన రాజకీయాలపై వారు చర్చించుకున్నారు.

## చంద్రబాబును అభినందించిన దినేష్‌రెడ్డి




**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నా యుడును ఉండవల్లిలోని ఆయన నివాసంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం , శాలువాతో ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే లోకేష్‌బాబును కూడా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా వారిరువురు పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించుకున్నారు. బీసీ నాయకులు కృష్ణచైతన్య ఉన్నారు.

## పొంగూరుని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నేతలు




**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా నెల్లూరు నగర ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచిన ఒంగోలు నారాయణని, చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ మెడికల్ కళాశాల ప్రాంతంలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు పందింటి సుబ్బయ్య, కాకి శ్రీనివాసులు కలిశారు. ఈ సందర్భంగా నారాయణకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలను అందజేసి సన్మానించి అభినందనలు తెలియజేసారు.

## నాదెండ్లను సత్కరించిన గునుకుల దంపతులు




**నెల్లూరు,జులై6 ప్రభాతవార్త–విద్య:** జనసేన పార్టీ రాష్ట్ర పిఏసీ సభ్యులు, తెనాలి శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్‌ను శుక్రవారం తెనాలిలోని ఆయన నివాసంతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ దంపతులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు నాదెండ్లను పుష్పగుచ్ఛాలను అందించి భారీ మెజారిటీలో విజయం సాదించినందుకు శుభా కాంక్షలు తెలిపారు. అలాగే శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి చేయ్యాల్సి న కృషి, తదితర అంశాలపై ఆయన గునుకుల దంపతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆనంను సన్మానించిన సచివాలయ సిబ్బంది



సంగం జూన్ 7 ప్రభాతవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ,టిడిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డిని సచివాలయ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ శంకర్‌రెడ్డి,కళ్యాణ్,శ్రావణ్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆనం ప్రసాద్‌రెడ్డికి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## కందుకూరు అభివృద్ధిలో ఇంటూరి మార్కు ఎలా ఉండబోతుంది ?!



**కందుకూరు, జూన్ 7,ప్రభాతవార్త :** కందుకూరు అభివృద్ధి లో ఇప్పటి వరకు ఒకొక్కరు ఒకలా తన మా ర్కుతో ప్రజా భిమానం చూరగొన్నా రు. గతంలో టిడిపి హయాంలో దివి శివరాం నియోజక వర్గ అభివృద్ధిలో తన మార్కుతో గ్రామాల రూపు రేఖలు మారిపోయాయి. జన్మభూమి కార్యక్రమంలో బాగంగా 100 శ్రమ ధానంతో గ్రామాలలో రోడ్లు, అంతర్గత రోడ్లు, లింక్ రోడ్లు, సాగునీటి చెరువుల రూపురేఖలు మారిపో యాయి. సిమెంట్ రోడ్లతో కొత్త అందాలను గ్రామాలు సంతరించుకున్నాయి. అనంతరం వచ్చిన మాను గుంట మహీధరరెడ్డి తన దైన శైలిలో తీరప్రాంతంలో వంతెనలు, లింక్ రోడ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లు, రామతీర్థం జలాలను కందుకూరుకు తరలించి పట్టణ వాసుల దాహార్తిని తీర్చడంతో పాటు రాళ్ళపాడుకు సోమశిల జలాలను ఉత్తర కాలువ ద్వారా తరలిం చడంలో కృషి చేశారు. కందుకూరుకు ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు దేవాలయాల భూముల పరిరక్షణ, అంక మ్మదేవాలయం అభివృద్ధి తదితర కార్యక్రమాలతో పాటు కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నియోజక వర్గ ప్రజల ప్రాణాలను కాపాడడంలో చూపినచొరవ ఆయనను ప్రజల హృదయాలకు మరింత చేరువ చేసింది. పార్టీలకు అతీతంగా నాయకుడు అంటే ఇలా ఉండాలి అనేలా రాష్ట్ర వ్యాప్తంగా అందరి ని తనదైన ముద్రతో ప్రజాభిమానం చూరగొన్నారు. ఏ పార్టీఅధికారంలో ఉన్నా మన ప్రాంతంలో ఎవరి హయాంలో అభివృద్ధి జరిగింది అనే చర్చఎదో ఒక సందర్భంగా ఆయా నాయకుల పనితీరుకు కొలమానంగా ఉంటుంది. ప్రస్తుతం పాత నీరుపోయి కొత్త నీరు వచ్చినట్లు యువతరం నేత ఇంటూరినాగేశ్వరరావు కందుకూరు రాజకీయ ముఖచిత్రాన్ని మారుస్తూ అత్య దిక మెజారిటీతో ఘనవిజయం సాధించి కందుకూరు ఎమ్మెల్యేగా ప్రస్తుతం గెలిచారు. ఆయన సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాడు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కాకపోవడంతో ఆయన మార్కు అభివృద్ధి ఎలా ఉంటుం దనేవిషయమై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇంటూరి గెలిచిన సందర్భంగా ఎర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో నియోజక వర్గ అబి. వృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, యువతకు ఉపాధి కల్పనకు, శాంతి భద్రతలకు ప్రాధాన్యతను ఇస్తానని ప్రకటించారు. కొత్తగా ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న ఇంటూరి గతంలో నేతల కన్నా తన దైన ముద్రతో కందుకూరు అభివృద్ధికి కృషి చేస్తారని ఆయనకు అభినందనలు తెలుపుతూ ఆశిద్దాం.




## ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో అధికారులతో కిక్కిరిసిన ఎమ్మెల్యే నివాసం



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో కావలి, ఉదయగిరి, నెల్లూరు తదితర ప్రాంతాల నుంచి అధికార యంత్రాంగాలు తండోపతండాలుగా తరలివచ్చి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని భారీ ఎత్తున దుశ్శాలువాలతో, పూలమాలలతో శుక్రవారం ఘనంగా సత్కరించారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే నివాసం, కార్యాలయం వివిధ శాఖల అధికారులతో, నాయకులతో, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. ఒక్కొక్క శాఖ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ప్రత్యేకంగా కలిసి అభినందించారు.

**మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో...** కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కావ్యను ఘనంగా సత్కరించి అభినందించారు. అందరిని ఎమ్మెల్యే పేరుపేరున పలకరించి ధన్యవాదాలు తెలిపారు.

**పోలీస్ సిబ్బంది...** పలు ప్రాంతాలకు చెందిన పోలీస్ సిబ్బంది భారీగా తరలివచ్చి ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. దుశ్శాలువలతో, పూలబొకెలతో ఎమ్మెల్యే కావ్యను ముంచెత్తారు.

**తెలంగాణా ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ నందకుమార్...** ప్రస్తుతం తెలంగాణాలో ట్రాన్స్‌కో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నందకుమార్ శుక్రవారం కావలి ఎమ్మెల్యే కావ్యను కలిసి ఘనంగా సత్కరించారు. ఆయనతో వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట కావలి ట్రాన్స్‌కో ఎఇ వసంతకుమార్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఎన్జీవోలు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని సత్కరించారు.

## ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కందుకూరు డివిజన్ పోలీసులు



**కందుకూరు, జూన్ 7.ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు డివిజన్ పోలీసులు శుక్రవారం బడేవారిపాలెంలోనిఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని అబినందనలు తెలిపారు. డివిజన్ పరిధిలోని డివైఎస్‌పి తో కలిసి సిఐలు, ఎస్‌ఐలు ఎమ్మెల్యేకుశుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ పరిధిలో శాంతి బద్రతలు పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే డివైఎస్‌పికి తెలిపారు.

## ఆర్టీసీ బస్సు కంటైనర్ లారీని ఢీకొనడంతో ఒకరు మృతి ఏడు మందికి గాయాలు



**కావలి రూరల్, జూన్ 7 ప్రభాతవార్త :** మార్కాపురం నుండి కావలి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కావలి రూరల్ మండలం రుద్రకోట జాతీయ రహదారిపై స్పైసీ హబ్ డాబా సమీపాన ముందు వెళ్తున్న కంటైనర్ లారీని ఢీకొనింది. ఈ ప్రమాదంలో తుంపాటి చెన్నయ్య(45) అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ప్రయాణిస్తున్న ఏడు మందికి తీవ్ర గాయాలయ్యాయి. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. మార్కాపురం నుండి కావలి వైపు వెళ్తున్న సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు గురువారం రాత్రి కావలి రూరల్ మండలం జాతీయ రహదారిపై స్పైసీ హబ్ డాబా సమీపాన ముందు వెళ్తున్న కంటైనర్ లారీ ఆగిసరికి వెనుక నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ అదుపు చేయలేక కంటైనర్ లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రకాశం జిల్లా తుర్లపాడు మండలం సీతానాగులవరం గ్రామానికి చెందిన తుంపాటి చెన్నయ్య బస్సులో నుండి కిందపడిపోయి బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు చెన్నయ్య భార్య వెంకటలక్ష్మి, కుమార్తె కోటేశ్వరి, ఆర్టీసి బస్సు డ్రైవర్లు ఇద్దరు, ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా వీరిని వెంటనే కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. వీరిలో కొందరిని మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయాలైన వారిని కావలి ఏరియా వైద్యశాలలో కావలి ఆర్టీసి డియం రాపూరు శ్రీనివాసులు పరామర్శించారు.

## గుడ్లూరులో ఇంటూరికి అడుగడుగునా ఘన స్వాగతం



**గుడ్లూరు, జూన్ 7, ప్రభాతవార్త** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజయం పట్ల తెలుగదేశం పార్టీ శ్రేణులు జోష్‌లో ఉన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గుడ్లూరు మండలం కొత్తపేట గ్రామానికి మొదటిసారిగా విచ్చేసిన నాగేశ్వరరావుకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి పార్టీకి విజయాన్ని అందించారని, గతంలో కంటే భిన్నంగా గుడ్లూరు మండలం పార్టీకి అండగా నిలిచిందని నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అక్కడికి విచ్చేసిన కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి మాలెపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల కొండయ్య, పార్టీ నాయకులు సింగమనేని పద్మ, గంగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయం వేసవి విజ్ఞాన శిబిరాలు



నెల్లూరు రూరల్, జూన్ 7, ప్రభా తవవార్త : జస్టిస్ ఎంఆర్‌ఏ అన్సారీ స్మా రక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభి రాలు గ్రంథాలయాధికారి చంద్రగిరి ఈశ్వ రమ్మ ఆధ్వర్యంలో మే 15వ తేది నుంచి జూన్ 7వ తేది వరకు ప్రతి రోజు ఉదయం 8 గం టల నుండి 12 గంటల వరకు నిర్వ హించారు. ఈ శిభిరంలో పుస్తక పఠ నం, కథలు చెప్పడం, కథలు చది వించడం, అ నంతరం ఆర్‌ఎస్‌ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయుడు, మురిగిపూడి ట్రస్ట్ అధ్యక్షులు ఎం. సతీష్ కుమార్ విద్యార్థులకు అనేక అంశాలు అయినా జనర ల్ నాలెడ్జి, ఇంగ్లీష్ గ్రామర్, సైన్స్‌లో మెలుకవలు, గణితం సులభంగా వేగంగా ఎలా చేయవచ్చు అని చెప్ప డం, ఇండోర్ గేమ్స్ ఆడిం చడం, పేపర్ క్రాఫ్ట్ ద్వారా టోపీ చేసి చూపిండం, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ వేసి విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేయించామన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్ర లేఖనం, డ్రాయింగ్, పెయిం టింగ్, స్టోరీ టెల్లింగ్, క్విజ్ ఇండోర్ గేమ్స్ పెట్టి వారిలో గెలుపొందిన విద్యా ర్థులకు ప్రథమ, ద్వితీ య, తృతీయ బహుమతులు ముగింపు వేడుకలు సందర్భంగా సతీష్ కుమార్‌చే బహు మతులు ప్రధానం చే సారు. మొదటి రెండవ, బహుమతలు డిక్షనరీస్, కాల్క్యులేటర్ మూడవ బహుమతి పాడ్స్, నోట్ బుక్స్ ప్రోత్సాహ బహుమతులు పెన్స్, స్కేల్స్, క్రాయన్స్ పెన్సిల్స్ అందజేసారు. కె. మురళి కృషి, ఎన్. కిషోర్, స్థానికులు రెగ్యులర్ రీడర్స్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బిజెపి నేతల కాలం బుజ్జిరెడ్డి మృతి



**సంగం జూన్ 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంకి చెందిన బిజెపి నాయకులు కాలం బుజ్జిరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఆయస పార్టీ కార్యాలయంలో కూర్చొని మాట్లాడుతు ఒక్కసారిగా పడిపోవడంతో ఆయనను వెంటనే కార్పొరేట్ హాస్పటల్‌కి తరలిం చగా అప్పటికి మృతి చెంది వున్నాడు. ఈవిషయం తెలిసి బిజెపి నాయకులు, ఆయన మిత్రులు శోకసముద్రంలో మునిగి పోయారు. బుజ్జిరెడ్డి పార్థివ దేహాన్ని సంగంకి తీసుకొని రాగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజ నేయ రెడ్డి, బిజెపి జిల్లా అద్యక్షులు వంశీదర్ సంగంలో బుజ్జిరెడ్డి పార్ధివ దేహాన్ని సందర్శించుకోని నివాళులర్పించారు. బుజ్జిరెడ్డిలాంటి నాయకుడు మృతి చెందడం బిజెపికి తీరని లోటు అని వారు విచారం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన కావలి ఆర్డీవో



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని ముసునూరులోని ఆయన నివాసంలో శుక్రవారం కావలి ఆర్డీవో శీనానాయక్ కలిశారు. దుశ్శాలువాతో కావ్యను సత్కరించి పూలబొకె అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కావలి నియో జకవర్గంలో మంచి మెజార్టీతో గెలుపొందారని శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్డీవో శీనానాయక్‌తో ఎమ్మెల్యే ముచ్చటించారు.